# జపాన్ చీర



★ రచన: శ్రీ కె. సూరిబాబు. ★

సాయంకాలం అయిదు గంటలు కావొస్తోంది. ఫైల్సన్నీ సర్దేసి, ఆఫీసువదలి యింటికి పోవడానికి సిద్ధమవుతున్నాడు సుధాకర్. ఆఫీసులో అందరూ అపుడే కుర్చీలు ఖాళీ చేసేసి వెళ్ళిపోయారు. సుధాకర్ ఒక్కడే మిగిలాడు ఆఫీసులో. అతనుకూడా యీపాటికి వెళ్ళిపోవలసిన వాడే!... ఏదో పరధ్యాన్నంగా ఆలోచిస్తు వుండిపోయాడు. ఆఫీసు వదలిన తరువాత నేరుగా యింటికి పోతే అతనికెదురయ్యేవిఅన్నీ సమస్యలే!... యింటి దగ్గర వాతావరణం అతనికి చికాకు కలిగిస్తుంది. అవి లేవని, యివిలేవని అతని భార్య పెట్టేపోరు భరించ లేక అతను ఆఫీసు నుండి నేరుగా యింటికి పెందరాళే వెళ్ళడానికి సంకోచిస్తాడు. అందుకే రాత్రి ఎనిమిదిగంటల వరకు స్నేహితులతో పిచ్చాపాటి వేసుకొని చీకటిపడ్డ తరువాతనే యింటికి చేరుకుంటాడు. అచేతనంగా జేబులో చెయ్యి పెట్టాడు సుధాకర్. మద్యాహ్నం తన తోటి క్లర్కువద్ద యింటి ఖర్చులకని అప్పుతీసుకొన్న మూడు పదిరూపాయిల కాగితాలు తగిలాయి. అప్పుచేయడం తన జీవితంలో ఒక అలవాటుయి పోయిందని వాపోయాడు. కుర్చీ హేండిల్పై మోచేయి ఆన్చి, కుర్చీలో కూర్చుని ఆలోచిస్తున్న సుధాకర్ మనస్సులో అంతర్జాతీయ సమస్యల్లాంటివి కూరుకొని పోయివున్నాయి.

ఎక్స్క్యూజ్ మీ. సార్. అన్న పిలుపుతో తలపైకెత్తి చూశాడు సుధాకర్. ఎదురుగుండా ఒక పడి

వయస్సు యువకుడు ఖరీదైన బట్టల్లో. ఎడ్యుకేటెడ్‌లా వున్న అతను నిలబడివున్నాడు.

ఎక్స్‌క్యూజ్ మీ! సార్ ఇక్కడికి సంపత్ కుమార్ గారు గాని వచ్చారా? ప్రశ్నించాడు ఆ యువకుడు.

ఏ సంపత్ కుమార్ గారండి? అని అడిగాడు సుధాకర్.

వారేనండి! ఈ ఆఫీసులో సూపర్‌వైజర్‌గా పని చేస్తున్నారు గదండీ?

వారే! అన్నాడా యువకుడు.

ఓ వారా! అయినా! ఆయనిప్పుడే ఇంటికి వెళ్ళిపోయారండీ అన్నాడు.

అరె! ఇంటికి వెళ్ళిపోయారా? ఎంతపని జరిగింది. ఆశ్చర్యపోతూ అన్నాడు యువకుడు.

ఏమయ్యిందండి! అతనితో ఏదైనా అర్జంటా! ఆయనతో అవసరంగా మాట్లాడాలి. ఆయనిక్కడ సమయానికి లేరు, సమయం దాటిపోతే మళ్ళీయిలాంటి అవకాశం రాదు, యిప్పుడేం చెయ్యాలో తెలియటం లేదు.

ఆ అవసరం ఏమిటో తెలుసుకోవచ్చా! అడిగాడు సుధాకర్.

ఏమీ లేదండి! ఆయనొక ఫారిన్, జపాన్ చీర కావాలని వారంరోజుల క్రితం నాతో చెప్పారు. అలాగే దొరికినప్పుడు చూద్దాం అన్నాను. ఇప్పుడే షిప్పులోంచి దిగినాయన ఒకతను జపాన్ చీర తీసుకొని వచ్చాడు. మున్నూయి రూపాయలకి యిస్తానన్నాడు. ఎలాగూ సంపత్ కుమార్ గారు కావాలన్నారు గదా అందులోనూ చీప్‌గా దొరుకుతుందిగదా అని ఆయన్ని ఆట్టేపెట్టి సంపత్ కుమార్ గారి గురించి వచ్చాను. సమయానికి ఆయనిక్కడలేరు అనవసరంగా ఆ చీర చేయి దాటిపోతూంది. మళ్ళా యిలాంటి చాన్సు రాదు అందులోనూ చాలా చీప్ గావస్తుంది కూడానూ, నిరాశగా అన్నాడా యువకుడు.

సుధాకర్‌కి ఆవిషయం చెప్పగానే మనస్సులో చిన్న ఆశాదీపం వెలిగింది. ఎప్పట్నుంచో తన భార్య ఒక జపాన్ చీర కొనమని వేడించుకు తింటుంది. ఈ యువకుని మెల్లిగా బ్రతిమాలి ఆచీర తనే తీసుకుంటే బాగుంటుందనిపించింది. సంపత్ కుమార్ ఏమన్నా అనుకుంటాడంటె అతనిప్పుడిక్కడ లేడు గాబట్టి, అతనికి తరువాత ఏదో విధంగా సర్ది చెప్పవచ్చులే అనిపించింది. కానీ యీ యువకుడు నాకిస్తాడా అని సందేహ పడ్డాడు అయినా అడిగి చూద్దాం అనుకున్నాడు.

వెంటనే ఆ యువకునితో ఏమండీ! మీకేం అనుకోక పోతే ఆచీర నాకిప్పించ గలరా! అడిగాడు సుధాకర్.

అబ్బెబ్బే! క్షమించండి! సార్! సంపత్ కుమార్ గారు మరీమరీ చెప్పారు. ఆయన చాలా నొచ్చుకుంటారు. ఓ పదినిముషాలిక్కడే వెయిట్ చేస్తాను. ఆయనొస్తారేమో? నిలబడ్డాడా యువకుడు.

సంపత్ కుమార్ యిక యిక్కడకు రాడండి! వాడప్పుడే యింటికి వెళ్ళిపోయాడు. మీరిక్కడ నిలబడ్డం మీకే శ్రమ, వాడెలాగూ రాడు కాబట్టి ఆచీర నాకిప్పించండి. మున్నూయ్యి రూపాయలు వెంటనే యిచ్చేస్తాను.

బాగుండదండి! అనవసరంగా సంపత్ కుమార్ గారిక్కడ లేకుండాపోయారు. వారుంటే బాగుండేది! వారేమనుకుంటారో ఏమో! సందేహిస్తూ అన్నాడా యువకుడు.

సందేహించకండి! వాడికీ విషయం తెలియనివ్వను. ఒక వేళ తెలిసినా వాడితో ఏదోవిధంగా సర్దుబాటు చేస్తానండి! మీరు మాత్రం ఆచీర నాకిప్పించే ఏర్పాట్లు చెయ్యండి! ప్లీజ్ ప్రాధేయ పడుతూ అన్నాడు సుధాకర్.

సరే! మీ రంతగా ప్రాధేయ పడుతున్నారు గాబట్టి ఆచీర మీకే యిప్పిస్తాను రండి. ఏం చేస్తాం మరి! సంపత్ కుమార్ గారు సమయానికిక్కడ లేరుగా! అన్నాడా యువకుడు.

చాలా థేంక్సండి! ముప్ఫయి రూపాయిలతో మీతో నన్ను రమ్మంటారా? అంటూ ముప్ఫయ్యి రూపాయిలు అందివ్వబోయాడు సుధాకర్.

మీ దగ్గరే వుంచండి! నా వెంట రండి! చీర తీసుకున్న తరువాత డబ్బిద్దురుగాని! అంటూ ఆ యువకుడు బయలుదేరగా, అతనిని అనుసరిస్తు వెళ్ళాడు సుధాకర్.

ఆ! మీ పేరేమిటండి? అడిగాడు సుధాకర్ నడుస్తూనే.

నా పేరు అనంత్ అండి! అంటూ జేబులో చెయ్యి పెట్టి సిగరెట్టు ప్యాకెట్టుతీసి సిగరెట్టు కాలుస్తారా! అంటూ సిగరెట్ ఆఫర్ చేశాడు ఆయువకుడు.

థేంక్సండి! సుధాకర్ సిగరెట్టు తీసుకున్నాడు.

పదినిముషాల్లో యిద్దరూ ఒక పెద్ద హోటల్ ముందాగారు.

మీరిక్కడే వుండండి! ఈహోటల్‌లో రూమ్ నెంబర్ 25లో ఆయన వున్నాడు. ఆయనతో మాట్లాడి చీర తీసుకువస్తాను. తరువాత మీరు డబ్బిచ్చెయ్యొచ్చు. ఎందుకిలా చెపుతున్నానంటే, యిటువంటి విషయాలు కొంచెం రహస్యంగా వుండటం మంచిది అన్నాడు ఆయువకుడు.

అవునండీ! అది నిజమే! మీరు వెళ్ళండి! అన్నాడు సుధాకర్.

ఆ యువకుడు లోపలికి వెళ్ళి అయిదు నిముషాలలో మళ్ళీ బయటకు వచ్చాడు. హోటల్ ముందు నిలబడ్డ సుధాకర్‌ని పిలిచి, మీరా డబ్బు 30 రూపాయిలు యిలా ఇవ్వండి! ఆయన డబ్బుతీసుకొచ్చి చీర తీసుకెళ్ళమంటున్నాడు. ఆ డబ్బుఇచ్చి మీ రిక్కడే వుండండి అన్నాడా యువకుడు.

సుధాకర్ వెంటనే తనజేబులో 30 రూపాయిలు తీసి ఆ యువకునికిచ్చాడు. ఆ యువకుడు డబ్బుతీసుకొని హోటల్ లోపలికివెళ్ళాడు.

సుధాకర్ చిరు మందహాసంతో హోటల్ బయట నిలబడివున్నాడు. ఒకమంచి జపాన్ చీర అతితక్కువ ధరకు దొరుకుతున్నందుకు, తన భార్య ఎంతో సంబర పడిపోతూందని ఆనందం పొందుతున్నాడు. వచ్చే నెలలో వచ్చే దీపావళి పండుగకు తనభార్యకు ఈచీర కొని పెట్టినట్లు చెపితే తనభార్య సంతోషిస్తుందని ఆశిస్తున్నాడు, ప్యాంటు జేబుల్లో రెండు చేతులు పెట్టుకొని యీలవేసుకుంటు హోటల్ బయట నిలబడ్డాడు సుధాకర్. ఆ ఆనందపారవశ్యంలో కాలంసైతం మరిచిపోయిన సుధాకర్‌వద్దకు అరగంటైనా ఆ యువకుడు తిరిగి రాలేదు. సుధాకర్ కొంచెం గాభరా పడ్డాడు యింతకీ రాడేంటి అని ఆశ్చర్య చకితుడయ్యాడు.

తనే లోపలికి పోతే ఆలోచన బావుంది అనుకుంటూ హోటల్ లోపలికినడిచాడు. నేరుగా రూమ్ నెంబర్ 25 వద్దకు వెళ్ళాడు. ఆశ్చర్యం! రూమ్ తాళం వేసివుంది. గుండె గుభేలు మంది సుధాకర్‌కు. వెంటనే పరుగు పరుగున హోటల్ ఆఫీస్ రూమ్ వద్దకు నడిచాడు అక్కడున్న ఎన్‌క్వయిరి క్లర్కుతో ఏమండి! రూమ్ నెంబర్ 25లో వున్నతను ఎవరండి! ఎక్కడికి వెళ్ళాడో తెలుసా? అని అడిగాడు ఆతృతగా.

రూమ్ నెంబర్ 25లో ఎవరూ లేరండి! అది వేకెంట్ అనిసమాధాన మిచ్చాడు ఆ క్లర్కు.

ఆ! వేకెంటా! మరి అనంత్! ఏమయ్యాడు? ఏమండి! అనంత్ అని ఒక అతను నాదగ్గరికి వచ్చి, మీ హోటల్ రూమ్ నెంబరు 25లో వున్న ఒకాయన వద్దనుంచి జపాన్ చీర యిప్పిస్తానని 30 రూపాయిలు పట్టుకెళ్ళాడండి! ఆయన మీకు తెలుసా! గాభరాగా అడిగాడు.

అనంత్ ఎవరండి! అటువంటివారెవరూ మాకు తెలియదు, మిమ్మల్నెవరో మోసం చేసినట్లున్నారు. అయినా మీరంత తొందరగా డబ్బెందుకిచ్చారు? అసలే యిటువంటి మోసాలు యిప్పుడెక్కువగా జరుగుతున్నాయి గదా! సానుభూతి చూపాడాక్లర్కు.

# నాగులుగాడు

రచన :-
శ్రీ గోకుల జగన్నాధరావు.

ఆఫీసవగానే సైకిలెక్కాను. వాచ్‌లో టైము నాలుగు దాటుతోంది. రోడ్డుమీద జనం సంచారం చాలా ఎక్కువగావుంది. ఆ రోజు నాకెందుకో అంత తృప్తిగా గడవలేదా రోజు. ట్రాన్స్‌ఫర్ ఆర్డర్సు వచ్చిన దగ్గరనుంచీ అట్లాగేవుంది నాకు. మూడు సంవత్సరాలుగా ఆ వూరిలో వుంటున్న నాకు ఎంతో ఆనందంగా గడచిపోయినయ్ రోజులు.

నేను ఉద్యోగంలో చేరి చాలా చాలా వూళ్లు తిరిగాను కాని ఆ వూరు వాతావరణం నన్నెంతగానో ఆకర్షించింది. నాకే కాదు నా లాంటి వుద్యోగస్తులకు ఆవూరు విడిచిపోవాలంటే కొంత బాధగానే వుంటుంది.

ఆలోచిస్తూనే సుబ్బారావు సైకిలు షాప్ దగ్గరకి చేరాను. ఖాళీవున్న టైముల్లో అక్కడకు వెళ్ళి కూర్చోవటం నాకు పరిపాటయిందే మూడు సంవత్సరాలుగా. నా ఒక్కడికేకాదు, నా లాంటి చాలామందికది అలవాటు.

---

కళ్ళు బైర్లుకమ్మినట్టయినాయి ఒక్కసారి సుధాకర్‌కు ఏంత మోసం? లోపలికి వెళ్ళినవాడు వైకైనా రాలేదు ఎంతపకబంధీగా చేశాడు. సుధాకర్‌కు నోట మాటరాలేదు. ఇంటి ఖర్చులకోసమని అప్పుచేసిన 30 రూపాయిలు ఆఖర్కి ఇలా తగులడ్డాయి. దరిద్రపు గొడ్డువాడికి దడిలోకి వెళ్ళినా వడగళ్ళవాన అంటూ వాపోతూ హోటల్ బైటికి నడిచాడు సుధాకర్. మరునాడు ఆఫీసులో సంపత్‌కుమార్ తనకు 'అనంత్' అనేవళ్ళెవరూ స్నేహితులు లేరని చెప్పినపుడు చిరుమందహాసంతో దగాచేసిన జపాన్ చీరని తలంచుకుంటుతనకుడి చేతి వేళ్ళతో నుదిటి మీదకొట్టుకున్నాడు, పాపం సుధాకర్ అనబడే మధ్యతరగతి మానవుడు.



సుబ్బారావు వ్యక్తిత్వం తెలుసుకున్న ప్రతిమనిషి, పనివున్నా లేకపోయినా ఏదో టైములో అక్కడకు వెళ్ళి కాసేపు గడుపుతుంటారు. రకరకాల మనుషులు చాలా చాలా మంది వస్తూంటారక్కడికి అందుకా ఆషాప్ ఆవూరికే టాప్. సుబ్బారావుని ఎరగని వ్యక్తి లేడా వూరిలో. నాకుమట్టుకు అతనంటే మొదటినుంచి చిన్న అభిమానం ప్రబలింది.

ఎదుటి వ్యక్తికి అన్యాయం జరుగుతుంటే అది తనకే జరుగుతున్నట్లుగా ఫీలవుతాడు సుబ్బారావు.

నన్ను చూస్తూనే అప్రయత్నంగా చిరునవ్వు లొలకపోసాడు సుబ్బారావు. "రండి రాజుగారు!" అంటూ. నేను సైకిలు దిగి వెళ్ళి అక్కడ ఖాళీగా వున్న కుర్చీ అచేతనంగా ఆశీనుణ్ణయ్యాను.

"ఏమిటండి రాజుగారు! ఈరోజనోలాగున్నారు"

"ఏమిలేదు మీ వూరు విడిచి దూరంగా పోవాల్సి వస్తోందని ఏదోలావుంది"

"అంటే ట్రాన్స్‌ఫర్ అన్నమాట" విస్మయంగా అడిగాడు సుబ్బారావు.

"అవును"

"ఏవూరు?"

"విజయవాడ"

"అయితే మావూరొహ మంచి మనిషిని విడుచుకుంటోందన్నమాట"

"ఏది తప్పినా యిది తప్పదుగా. ప్రభుత్వం ఎక్కడికి పొమ్మంటే అక్కడకి పోవాలి" అన్నాను. మా యిద్దరి మధ్యా కాసేపు మాటల్లేవు.

"హలో రాజుగారు నమస్కారం" అప్పుడే అక్కడకు వచ్చిన వెంకటేశ్వరరావు పలుకరించాడు.